


Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026




# ‘విశ్వనాథ్ & సన్స్’

## చిత్రం నుంచి రెండవ గీతం ‘ది వెడ్డింగ్ సాంగ్’ విడుదల

### మెరిసిపోతున్న సూర్య, మమితా బైజు

తమిళ అగ్ర కథానాయుడు సూర్య ప్రధాన పాత్రలో ప్రతిభగల దర్శకుడు వెంకీ అట్లూరి రూపొందిస్తోన్న చిత్రం ‘విశ్వనాథ్ & సన్స్’. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన తొలి గీతం ‘నేనో బటర్‌ఫ్లై’ విశేషంగా ఆకట్టుకుంది. ఆ ఉత్సాహంతో ‘విశ్వనాథ్ & సన్స్’ చిత్ర బృందం, ‘ది వెడ్డింగ్ సాంగ్’ రూపంలో అభిమానులకు మరో కానుకను తీసుకొచ్చింది.



## ఆగస్ట్ 21న ‘అమీర్ లోగ్’ రిలీజ్

‘అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్’ బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన తొలి చిత్రం ‘అమీర్ లోగ్’. ఈ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో MC హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ ‘స్పిరిట్ మీడియా’ ఈ మూవీని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది. ఆగస్ట్ 21న ఈ మూవీని విడుదల చేయబోతోన్నట్టుగా శనివారం నాడు ప్రకటించారు. రిలీజ్ డేట్‌తో పాటుగా ‘అవ్వల్ దావత్’ సాంగ్‌ని కూడా విడుదల చేశారు.

## “ది మేజ్” ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

తమిళ, తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) నటిస్తున్న కొత్త సినిమా “ది మేజ్”. ఈ మూవీలో ప్రియాంక, ప్రీతిక శ్రీనివాస్, కమల్ కామరాజు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి సమర్పణలో శ్రౌష కమల ఆర్ట్స్, యూఆర్ క్రియేషన్స్ బ్యానర్స్ పై డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ నిర్మిస్తున్నారు. “ది మేజ్” చిత్రాన్ని సరికొత్త సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలాయ్ రూపొందిస్తున్నారు.

ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఈ రోజు మేకర్స్ రిలీజ్ చేశారు.



## ఆగస్టు 7 విడుదలకు సిద్ధమవుతున్న “అమ్మా....... నాకు ఆ అబ్బాయి కావాలి”

జిఎస్ఆర్ మూవీ మేకర్స్ పతాకంపై పవన్ మహావీర్ ను హీరోగా పరిచయం చేస్తూ... ప్రముఖ మహిళా వ్యాపారవేత్త శైలజ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విభిన్న ప్రేమకథా చిత్రం “అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి”. పవన్ మహావీర్ లండన్ లో వైద్య విద్య అభ్యసిస్తూ హీరోగా నటించడం విశేషం. శివాల ప్రభాకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో వర్షిక, సుహానా హీరోయిన్లు. సుమన్, రావు రమేష్, రాజీవ్ కనకాల, సత్యకృష్ణ, సుజాత తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల చేశారు!!



## ‘లూసీ’ షూటింగ్ పూర్తి

### యంగ్ ప్రొడ్యూసర్ గా రాఘవేంద్ర పూజారి

విభిన్న కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ‘లూసీ’ చిత్రానికి సంబంధించిన షూటింగ్ విజయవంతంగా పూర్తైంది. మైండ్–బెండింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులను సస్పెన్స్, థ్రిల్, ఊహించని మలుపులతో అలరించనుందని చిత్ర బృందం తెలిపింది.

సైన్మా స్టూడియోస్ బ్యానర్‌పై రాఘవేంద్ర పూజారి, నాగ్ పూజారి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అండాలమ్మ పిక్చర్స్ సమర్పిస్తోంది. ప్రస్తుతం ఎన్ఐటీ వరంగల్‌లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న నాగ్ పూజారి, టాలీవుడ్‌లో అత్యంత పిన్న వయస్కుడైన నిర్మాతగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. చదువును కొనసాగిస్తూనే సినీ నిర్మాణ రంగంలో కూడా తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగించాలనే లక్ష్యంతో వరుస సినిమాలను నిర్మించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026








Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607


# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు





ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026




Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు

ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026









Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /ఆదివారం 26 జూలై 2026


# ఆంధ్రప్రదేశ చలనచిత్ర పరిశ్రమలో ముందడుగు

ఆంధ్ర ప్రదేశ్ లో MFS (మధు ఫిలిం స్టూడియో) నీ స్థాపించిన శ్రీ అంబటి మధుమోహన్ కృష్ణ గారు( ప్రెసిడెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్, ఫిలిం చాంద్ ఆఫ్ కామర్స్) మరియు అనగానీ సినీ క్రియేషన్స్ వారి సంయుక్త కలయికతో ఆంధ్రప్రదేశ్ లోని వివిధ లొకేషన్ లో షూటింగ్ జరుపుకొని మరియు ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ ఆఫ్ కామర్స్ లో సభ్యత్వం పొందిన ప్రతి చిన్న సినిమాలకి మరియు చిన్న నిర్మాతలకి ప్రోత్సాహకాలు అందించాలన్న సదుద్దేశంతో ఈ యొక్క టోటల్ పోస్ట్ ప్రొడక్షన్ స్టూడియోని మన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి లో స్టార్ట్ చేయడం జరిగినది కావున చిన్న నిర్మాతలు అందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని వారి యొక్క సినిమాలకు వర్కుని అప్పు టు ఫస్ట్ కాపీ వర కు మా ఎం ఎఫ్ ఎస్ స్టూడియోని వినియోగించుకుని వారి యొక్క చిన్న సినిమాల కు వినియోగించు వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు

ఆంధ్రప్రదేశ్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు మరియు ఈసీ నెంబర్. శ్రీ అనగాని శ్రీనివాసరావు తెలియజేయడమైనది దీనిని ఈ నెల 26 /7 /26 నుండి వినియోగించ వినియోగించుకోవలసినదిగా తెలియజేయడం జరిగినది.

Cll no 8500809996.

హ్యాపీ రిసార్ట్స్.

మంగళగిరి విజయవాడ






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రప్పు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026



# కార్గిల్ విజయ్ దివస్ పోస్టర్‌ను ఆవిష్కరించిన

# కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

జూలై 26న సాయంత్రం 5:00 గంటలకు తెలంగాణ సారస్వత పరిషత్, బొగ్గులకుంట, హైదరాబాద్లో నిర్వహించనున్న కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఆవిష్కరించారు.





NATYAMAYURI DR DUMPETI ANITHA

ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కార్గిల్ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన అన్నారు.

నవభారత్ నిర్మాణ్ సంఘ్ అధ్యక్షులు శ్రీ ఎస్. రవి కుమార్ మాట్లాడుతూ, యువతలో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.శాస్త్రీయ కార్యక్రమాలని నాట్య గురువు డా.దుంపేటి అనిత కార్యనిర్వాహణ చేస్తున్నారని తెలిపారు.కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమరవీరులకు నివాళులర్పించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ హన్స్‌రాజ్, లయన్ గోపిశెట్టి ప్రమోద్, సీనియర్ బీజేపీ నాయకులు శ్రీ సి. సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ జరుపుకుంటున్న

# మాన్విక క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1

హారర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో కథ ఎంతో ఆకట్టుకునేలా సాగుతుంది. పరిశోధన కోసం ప్రయాణానికి బయలుదేరిన నలుగురు యువతులు ఓ క్యాబ్ డ్రైవర్‌ను బుక్ చేసుకుంటారు. ఆ ప్రయాణంలో చోటుచేసుకునే అనూహ్య సంఘటనలు, వారు గతంలో ఎదుర్కొన్న భయానక అనుభవాలతో ఎలా ముడిపడ్డాయి? ప్రాణాపాయ పరిస్థితుల్లో వారు ఎలా పోరాడి బయటపడ్డారు? అనే ఉత్కంఠభరిత అంశాల చుట్టూ సినిమా కథ తిరుగుతుంది.



హారర్‌తో పాటు కామెడీ, సస్పెన్స్ ప్రేక్షకులను ఆద్యంతం అలరించేలా చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

ఈ చిత్రంలో "భరత్ అనే నేను" సినీమాతో గుర్తింపు పొందిన శుభోదయం సుబ్బారావు (రాజశేఖర్), చరణ్, పోట్టి మామ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని త్వరలో విడుదలకు సిద్ధమవుతుందని దర్శకనిర్మాతలు తెలిపారు



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / ఆదివారం 26 జూలై 2026


# ‘శ్రీనివాస మంగాపురం’ మహేష్ బాబాయ్‌కి చాలా నచ్చింది.. చాలా హ్యాపీగా ఫీలయ్యారు

## వైజయంతి మూవీస్ ద్వారా పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నా, శ్రీనివాస మంగాపురంలో లవ్, యాక్షన్, ఎమోషన్స్ అందరికీ కనెక్ట్ అవుతాయి: హీరో జై కృష్ణ ఘట్టమనేని

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని అజయ్ భుపతి దర్శకత్వంలో ‘శ్రీనివాస మంగాపురం’ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానిని కూడా ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో సీనియర్ నటుడు డాక్టర్ మోహన్ బాబు పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్విని దత్ సమర్పిస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన పాటలు, టీజర్లు, ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా జై కృష్ణ ఘట్టమనేని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మీకు యాక్టర్ కావాలనే ఆలోచన ఎప్పుడు మొదలైంది?**

–నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం. నా 16వ ఏటా యాక్టర్ కావాలని నిర్ణయించుకున్నాను. డిసైడ్ అయిన తర్వాత ప్రాపర్‌గా ట్రైనింగ్ స్టార్ట్ చేశాను. రెండేళ్లు ముంబై వెళ్లాను. తర్వాత పాండిచ్చేరి వెళ్లాను. అక్కడ కొంతకాలం శిక్షణ తీసుకున్న తర్వాత న్యూయార్క్ వెళ్లాను. అక్కడ కూడా రెండు సంవత్సరాలు శిక్షణ తీసుకున్నాను. తిరిగి వచ్చిన తర్వాత కథలు వినడం మొదలు పెట్టాను.

–ఈ సినిమా కోసం అజయ్ గారు మూడు నెలల పాటు వర్క్‌షాప్ చేయించారు. లుక్ టెస్ట్, స్క్రీన్ టెస్ట్, డైలాగ్స్... ఇవన్నీ ముందుగానే ప్రిపేర్ అయ్యాం.

**‘శ్రీనివాస మంగాపురం’ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

–జెమినీ కిరణ్ గారి ద్వారా ఈ జర్నీ స్టార్ట్ అయింది. ఆయనే అజయ్ గారిని పరిచయం చేశారు. అలా ఈ సినిమా మొదలైంది. ఇంతకుముందు కూడా నేను కొన్ని కథలు విన్నాను. కాకపోతే అజయ్ గారు చెప్పిన కథ చాలా అద్భుతంగా అనిపించింది. ఒక మంచి ఎమోషన్, మంచి క్యారెక్టర్ ఉన్న కథతో ప్రేక్షకుల ముందుకు రావాలని అనుకున్నాను. అలా అన్ని అంశాలు ఈ కథలో కుదిరాయి

**మీ ఫ్యామిలీ సపోర్ట్ ఎలా ఉంది? మహేష్ గారు ఈ సినిమా చూశారా ?**

–నాకు ఫ్యామిలీ సపోర్ట్ ఉంది. ప్రతి అడుగులో బంగారు తాతయ్య ప్రోత్సాహం ఉంది.

– మహేష్ బాబాయ్ ప్రతి విషయంలో గైడెన్స్ ఇస్తారు. ఆయన ఆయన సినిమా కూడా చూశారు. చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఆయనకు చాలా నచ్చింది. నాకు మెసేజ్ కూడా పెట్టారు. యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంగ్స్ చాలా నచ్చాయని చెప్పారు. స్క్రీన్ మీద చాలా డిఫరెంట్‌గా ఉన్నానని, క్యారెక్టర్‌లోకి పూర్తిగా వెళ్లిపోయానని చెప్పారు.

**వైజయంతి మూవీస్‌లో మీ తొలి సినిమా చేయడం ఎలా అనిపిస్తోంది?**

–అశ్వినీ దత్ గారితో నాకు మంచి అనుబంధం ఉంది. వైజయంతి మూవీస్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలో లాంచ్ కావడం చాలా ఆనందంగా ఉంది. బాబాయ్ గారి తొలి సినిమా కూడా వైజయంతి మూవీస్‌లోనే వచ్చింది. ఆ సినిమాకు వచ్చిన యాక్సెప్టెన్స్ ఈ సినిమాకి కూడా వస్తుందని ఆశిస్తున్నాను.

**మీ ఫ్యామిలీ నుంచి ఒక హీరో వస్తున్నారంటే చాలా అంచనాలు ఉంటాయి కదా... మీ మీద ఆ ఒత్తిడి ఉందా?**

–నేను ఈ సినిమా చేస్తున్నానని తెలియక ముందే ఘట్టమనేని అభిమానులు నాకు ఎంతో సపోర్ట్ చేశారు. వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టాలి. మంచి కథలు, మంచి పాత్రలు చేయాలనే ఆలోచన నాకు మొదటి నుంచే ఉంది. ఈ విషయంలో ఒత్తిడి మంచిదే. అది నన్ను మంచి కథల వైపు, ప్రేక్షకులను, అభిమానులను అలరించే పాత్రల వైపు తీసుకెళ్తుంది.

–నేను అభిమానులకు ఇంకా ఏమీ ఇవ్వలేదు. అయినప్పటికీ వాళ్లు నాపై ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. కచ్చితంగా మంచి సినిమాలు చేయడంతో పాటు వాళ్లతో మరింత దగ్గరగా ఉండాలని భావిస్తున్నాను.

**‘శ్రీనివాస మంగాపురం’ ఎలా ఉంటుంది?**

–ఇది చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. క్యారెక్టర్స్, ఎమోషన్స్ అన్నీ కూడా చాలా రా రస్టిక్ గా అనిపిస్తాయి. అలాగే ఇది ఒక టెంప్లేట్ లవ్ స్టోరీ కాదు. ఇందులో చాలా స్ట్రాంగ్ ఎమోషన్స్ ఉంటాయి. ట్విస్టులు కూడా చాలా కొత్తగా ఉంటాయి.

**రాషా తడానీ గురించి?**

–రాషా ఈ సినిమా చేయడం ఈ సినిమాకి ఒక మంచి అసెట్. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. కచ్చితంగా ఆడియన్స్ ఆమె పెర్ఫార్మెన్స్‌ను చాలా ఎంజాయ్ చేస్తారు.

**ఇందులో మీరు చేసిన శ్రీను పాత్ర ఎలా ఉండబోతుంది?**

–శ్రీను వెరీ ఫన్ లవింగ్. తనలో అల్లరి ఉంటుంది. తనకేం కావాలో తనకి క్లియర్‌గా తెలుసు. తను మంగని ప్రేమిస్తాడు. ఆ తర్వాత కథ ఎలా సాగుతుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

–ఇందులో మ్యూజిక్, సినిమాటోగ్రఫీ చాలా ఫ్రెష్‌గా ఉంటాయి. ప్రేమకథ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇందులోని ఎమోషన్స్‌కి ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతారు. కచ్చితంగా చాలా మంచి రెస్పాన్స్ వస్తుందని నమ్ముతున్నాను.

**షూటింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి?**

–ఈ సినిమా కోసం 70 రోజుల పాటు అవుట్‌డోర్ షూటింగ్ చేశాం. ప్రతిదీ పబ్లిక్‌లోనే షూట్ చేశాం. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను.

**మోహన్ బాబు గారితో వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ గురించి?**

–మోహన్ బాబు గారు వెరీ స్వీట్. చాలా క్లోజ్‌గా ఉంటారు. కెమెరా ముందుకు వచ్చే సమయంలో మాత్రం చాలా ఏకాగ్రతతో ఉంటారు.

**యాక్షన్ సీక్వెన్స్‌లు చేయడం ఎలా అనిపించింది?**

నాకు యాక్షన్ చేయడం చాలా ఇష్టం. యాక్టర్ కావాలనుకున్నప్పుడే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాను.

**జీవీ ప్రకాష్ మ్యూజిక్ గురించి?**

జీవీ ప్రకాష్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న ఆరు పాటలు కూడా దేనికవే ప్రత్యేకం. అలాగే డాన్స్ నంబర్స్ కూడా చాలా బాగా వచ్చాయి. ఆడియన్స్ సాంగ్స్‌ను చాలా ఎంజాయ్ చేస్తారు. అజయ్ గారిని చాలా బాగా అర్థం చేసుకుని ఆయన మ్యూజిక్ ఇచ్చారు.



–సినిమాలో కొన్ని సర్‌ప్రైజెస్ కూడా ఉన్నాయి. అవి ఆడియన్స్ అసలు ఎక్స్‌పెక్ట్ చేయలేరు.

**టీజర్, ట్రైలర్‌లో కొన్ని సన్నివేశాల్లో మీరు మహేష్ బాబు గారిలా అనిపించారనే కామెంట్స్ వస్తున్నాయి?**

–కొన్ని షాట్స్‌లో అలా అనిపించొచ్చు. కానీ సినిమా చూసినప్పుడు మాత్రం మీకు అలా అనిపించదు. సినిమా చూస్తున్నప్పుడు మీకు క్యారెక్టర్ మాత్రమే కనిపిస్తుంది.

**అజయ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

–ఆయన చాలా క్లారిటీ ఉన్న డైరెక్టర్. నా తొలి సినిమాకే అలాంటి క్లారిటీ ఉన్న డైరెక్టర్‌తో వర్క్ చేయడం నాకు చాలా హెల్ప్ అయింది. ఆయనతో తొలి సినిమా చేయడం నాకు చాలా లక్కీగా భావిస్తున్నాను.

ప్రమోషన్స్‌కు వెళ్లారు కదా... ఆడియన్స్ రెస్పాన్స్ ఎలా ఉంది?

–చాలా అద్భుతంగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా బుర్రిపాలెం కూడా వెళ్లాను. ఇకపై తరచుగా అక్కడికి వెళ్లి వాళ్లందరినీ కలవాలని ఉంది.

**నాన్నగారు మీకు చిన్నప్పుడు ఏమైనా చెప్పేవారా?**

–ఆయన చాలా సినిమాలు చూసేవారు. మేమిద్దరం సినిమా గురించి చాలా మాట్లాడుకునేవాళ్లం.

–చిన్నప్పుడు నేను సినిమా వాతావరణానికి దూరంగా ఉండి చదువుకునేవాడిని. మొదటిసారి ‘నిజం’ సినిమా షూటింగ్‌కు వెళ్లాను. అందులో చైల్డ్ క్యారెక్టర్ చేశాను. తర్వాత ‘అర్జున్’ సినిమా షూటింగ్‌కు వెళ్లాను. ఆ తర్వాత ‘గుంటూరు కారం’ సినిమా షూటింగ్‌కు వెళ్లాను.

**భవిష్యత్తులో ఎలాంటి సినిమాలు చేయాలనుకుంటున్నారు?**

–నాకు అన్ని రకాల సినిమాలు చేయాలని ఉంది. అయితే పర్సనల్‌గా నాకు యాక్షన్ సినిమాలంటే చాలా ఇష్టం. మంచి కథలతో ప్రేక్షకులను అలరించాలని ఉంది.

ఆల్ ది బెస్ట్

–థాంక్యూ